ప్రజాశక్తి

మంగళవారం 30 ఏప్రిల్ 2024 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

బరిలో 207 మంది

- కృష్ణాలో 94, ఎన్‌టిఆర్‌లో 113 మంది పోటీ
- నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి
- గుర్తులు కేటాయింపు

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణల ప్రక్రియ సోమవారంతో ముగిసింది. ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ 25వ తేదీ వరకు కొనసాగింది. ఈనెల 25వ తేదీన పరిశీలన జరిగింది. మూడు రోజుల పాటు ఉపసంహరణలకు వచ్చిన గడవు సోమవారంతో ముగిసింది. కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల పరిశీలన తర్వాత 113 మంది అభ్యర్థులు మిగలగా, వీరిలో 19 మంది ఉపసంహరించుకున్నారు. 94 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ పార్లమెంటుతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 125 మందికిగాను 12 మంది తమ నామినేషన్లు ఉపసహరించుకున్నారు. మొత్తం 113 మంది పోటీలో ఉన్నారు. విజయవాడ పార్లమెంట్‌లో మొత్తం 19 మందికిగాను ఇద్దరు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బరిలో 17 మంది నిలిచారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 106 మందికిగాను 10 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో 96 మంది బరిలో నిలిచారు.

... పూర్తి వివరాలు 2వ పేజీలో



అన్ని చోట్లా త్రిముఖ పోటీ


నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోన్ని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. పోటీలో ఉన్న పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఆయా పార్టీ గుర్తులు కేటాయించగా, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిర్ణయించిన గుర్తులను కేటాయించారు. బ్యాలెట్ పేపర్లో అక్షర క్రమంలో అభ్యర్థుల పేర్లను కేటాయించారు.

ఎన్‌టిఆర్ జిల్లా

నియోజకవర్గం	వైసిపి	టిడిపి/జనసేన/బిజెపి	కాంగ్రెస్/సిపిఎం/సిపిఐ
విజయవాడ ఎంపి	కేశినేని శ్రీనివాస్ (నాని)	కేశినేని శివనాథ్ (చిన్ని)	వల్లూరు భార్గవ్
మైలవరం	సర్నాల తిరుపతిరావు	వసంత కృష్ణ ప్రసాద్	బొర్రా కిరణ్
విజయవాడ పశ్చిమ	షేక్ ఆసిఫ్	వై.సత్యనారాయణ చౌదరి	జి.కోటేశ్వరరావు
విజయవాడ సెంట్రల్	వెలంపల్లి శ్రీనివాసరావు	బొండా ఉమామహేశ్వరరావు	సిహెచ్.బాబూరావు
విజయవాడ తూర్పు	దేవినేని అవినాష్	గద్దె రామమోహనరావు	పోనుగంటి నాంచారయ్య
తిరువూరు	నల్లగట్ల స్వామిదాసు	కొలికపూడి శ్రీనివాసరావు	లాం తాంతియా కుమారి
నందిగామ	మొండితోక జగన్మోహనరావు	తంగిరాల సౌమ్య	మందా వజ్రయ్య
జగ్గయ్యపేట	సామినేని ఉదయభాను	శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)	కర్నాటి అప్పారావు

కృష్ణాజిల్లా

నియోజకవర్గం	వైసిపి	టిడిపి/జనసేన/బిజెపి	కాంగ్రెస్/సిపిఎం/సిపిఐ
మచిలీపట్నం ఎంపి	సింహాద్రి చంద్రశేఖర్	వల్లభనేని బాలశౌరి	గొల్లు కృష్ణ
మచిలీపట్నం అసెంబ్లీ	పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)	కొల్లు రవీంద్ర	అబ్దుల్ మతీన్
అవనిగడ్డ	సింహాద్రి రమేష్‌బాబు	మండలి బుద్ధప్రసాద్	అందే శ్రీరామ్మూర్తి
పెడన	ఉప్పాల రమేష్ (రాము)	కాగిత కృష్ణప్రసాద్	శొంఠి నాగరాజు
గుడివాడ	కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)	వెనిగండ్ల రాము	వడ్డాది గోవిందరావు
గన్నవరం	వల్లభనేని వంశీమోహన్	యార్లగడ్డ వెంకట్రావు	కళ్లం వెంకటేశ్వరరావు
పెనమలూరు	జోగి రమేష్	బొడే ప్రసాద్	ఎలిసెల సుబ్రహ్మణ్యం
పామర్రు	కైలే అనిల్ కుమార్	వర్ల కుమార్ రాజా	డి.వై.దాసు



స్వతంత్రులు, చిన్న పార్టీలకు

గాజు గ్లాసు గుర్తు కేటాయింపు

ఆందోళనలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

స్వతంత్ర అభ్యర్థులకు, పలు ఇతర పార్టీల అభ్యర్థులకు ఎన్నికల సంఘం గాజు గ్లాస్ గుర్తును కేటాయించడం...టిడిపి, జనసేన, బిజెపి కూటమి నేతల్లో గుబులు రేపుతోంది. ఈ కూటమి నేతలు గాజు గ్లాసు గుర్తును చూపుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. అయితే ఎన్‌టిర్, కృష్ణాజిల్లాల్లో పలువురు అభ్యర్థులకు గాసు గ్లాసు గుర్తును కేటాయించడంతో ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న కూటమి అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం, గన్నవరం అసెంబ్లీ (మిగతా 2లో)



హ్యాట్రిక్ నేతల చిరునామా అవనిగడ్డ



కథనం మధ్య పేజీలో



విజేతలుగా అనంతపురం, కృష్ణా జట్లు

ముగిసిన రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీలు

... వార్త 8లో

బరిలో 207 మంది

- కృష్ణాలో 94, ఎన్‌టిఆర్‌లో 113 మంది పోటీ
- నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి
- గుర్తులు కేటాయింపు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణల ప్రక్రియ సోమవారంతో ముగిసింది. ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ 25వ తేదీ వరకు కొనసాగింది. ఈనెల 25వ తేదీన పరిశీలన జరిగింది. మూడు రోజుల పాటు ఉపసంహరణలకు వచ్చిన గడువు సోమవారంతో ముగిసింది. కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల పరిశీలన తర్వాత 113 మంది అభ్యర్థులు మిగలగా, వీరిలో 19 మంది ఉపసంహరించుకున్నారు. 94 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. మచిలీపట్నం పార్లమెంట్లో పరిశీలన తర్వాత 25 మంది మిగలగా, 10 మంది ఉపసంహరించుకున్నారు. 15 మంది పోటీలో ఉన్నారు. మచిలీపట్నం, పెడన, పామర్రుల్లో అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులెవరూ నామినేషన్లు ఉపసంహరించుకోలేదు. అవనిగడ్డలో ఒకరు, పెనమలూరులో ఒకరు, గన్నవరంలో ఇద్దరు, గుడివాడలో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మచిలీపట్నంలో 14 మంది, పెడనలో 10 మంది, పామర్రులో ఎనిమిది మంది, అవనిగడ్డలో 12 మంది, పెనమలూరులో 11 మంది, గన్నవరంలో 12 మంది, గుడివాడలో 12 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, టిడిపి, బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరి, సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిగా గొల్లు కృష్ణ ప్రధానంగా పోటీలో ఉన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ పార్లమెంటుతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 125 మందికిగాను 12 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మొత్తం 113 మంది పోటీలో ఉన్నారు. విజయవాడ పార్లమెంట్‌లో మొత్తం 19 మందికిగాను ఇద్దరు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బరిలో 17 మంది నిలిచారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 106 మందికిగాను 10 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో 96 మంది బరిలో నిలిచారు. విజయవాడ సెంట్రల్‌లో 22 మందికిగాను ఇద్దరు ఉపసంహరించుకోవడంతో 20 మంది బరిలో నిలిచారు. పశ్చిమలో 17 మందికిగాను ఇద్దరు ఉపసంహరించుకోగా, పోటీలో 15 మంది ఉన్నారు. తూర్పులో 17 మందికిగాను ఇద్దరు ఉపసంహరించుకోగా, బరిలో 15 మంది నిలిచారు. మైలవరంలో 12 మంది బరిలో నిలిచారు. ఇక్కడ ఎవరూ తమ నామినేషన్లను ఉపసంహరించుకోలేదు. నందిగామలో ఇద్దరు ఉపసంహరించుకోవడంతో 9 మంది బరిలో నిలిచారు. తిరువూరులో 13 మందికిగాను ఒకరు ఉపసంహరించుకోవడంతో 12 మంది పోటీలో ఉన్నారు. జగ్గయ్యపేటలో 14 మందికిగాను ఒకరు ఉపసంహరించుకోగా, 13 మంది బరిలో ఉన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా

నియోజకవర్గంపేరు	నామినేషన్లు	ఉపసంహరణ	బరిలో
విజయవాడ పార్లమెంట్	19	2	17
జగ్గయ్యపేట	14	1	13
తిరువూరు	13	1	12
మైలవరం	12	0	12
నందిగామ	11	2	09
విజయవాడ పశ్చిమ	17	2	15
విజయవాడ సెంట్రల్	22	2	20
విజయవాడ తూర్పు	17	2	15
జిల్లాలో మొత్తం	**125**	**12**	**113**

కృష్ణాజిల్లా

నియోజకవర్గంపేరు	నామినేషన్లు	ఉపసంహరణ	బరిలో
మచిలీపట్నం పార్లమెంట్	25	10	15
గుడివాడ అసెంబ్లీ	17	5	12
పెడన	10	0	10
మచిలీపట్నం	14	0	14
అవనిగడ్డ	13	1	12
పామర్రు	8	0	08
పెనమలూరు	12	1	11
గన్నవరం	14	2	12
జిల్లాలో మొత్తం	**113**	**19**	**94**

విజయవాడ ఎంపి బరిలో 17 మంది

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 19 మందికిగాను ఇద్దరు నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 17 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం ఆయన...కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్లు మంజూ రాజ్‌పాల్, నరేందర్‌సింగ్ బాలి సమక్షంలో అభ్యర్థుల వివరాల పరిశీలన, గుర్తుల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లు, అభ్యర్థుల ప్రతినిధులు హాజరుకాగా కలెక్టర్ డిల్లీరావు.. నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థుల పేర్లతో పాటు చివరిగా విజయవాడ పార్లమెంటు స్థానానికి పోటీపడుతున్న 17 మంది అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. అనంతరం ఈసీఐ ఎలక్షన్ సింబల్స్ (రిజర్వేషన్ అండ్ అలాట్‌మెంట్) ఆర్డర్‌కు అనుగుణంగా రిజర్వ్‌డ్ సింబల్స్, ఫ్రీ సింబల్స్‌ను పరిగణనలోకి తీసుకొని గుర్తుల కేటాయింపు ప్రక్రియను చేపట్టారు. అభ్యర్థులు ఇచ్చిన ప్రాధాన్యతాక్రమం, లాటరీ ద్వారా ఫ్రీ సింబల్స్ కేటాయింపు జరిగింది. నిష్పక్షపాతంగా, అత్యంత పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.

నందిగామలో ఇద్దరు ఉపసంహరణ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్‌డిఒ ఏ రవీంద్రరావు తెలిపారు. తెలుగు రాజాధికార సమితి అభ్యర్థి బలె శ్రీనివాసరావు (జై భీమ్ శ్రీనివాస్), నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శాస్త్రి చింతమాల నామినేషన్లు ఉపసంహరించుకోగా 9 మంది బరిలో ఉన్నారని తెలిపారు.

తిరువూరు బరిలో 12 మంది

ప్రజాశక్తి-తిరువూరు : తిరువూరులో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 12 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని రిటర్నింగ్ ఆఫీసర్ కొత్త మాధవి తెలిపారు. పోటీలో ఉన్న వారికి గుర్తులు కేటాయించినట్లు తెలిపారు.

పశ్చిమలో 15 మంది పోటీ

ప్రజాశక్తి-వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలో 15 మంది పోటీలో నిలిచారనిరిటర్నింగ్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కె.కిరణ్మయి తెలిపారు. మొత్తం 17 మందికిగాను ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు షేక్ గాయాజుద్దీన్, ఇట్లా భవానీ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.

జగ్గయ్యపేట బరిలో 13 మంది

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేటలో స్వతంత్ర అభ్యర్థి జిల్లెపల్లి సుధీర్‌బాబు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో 13 మంది పోటీలో ఉన్నారు. వీరిలో 8 మంది స్వతంత్రులు, ఐదుగురు వివిధ పార్టీల వారు ఉన్నట్లు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

సెంట్రల్ ఇద్దరు ఉపసంహరణ

ప్రజాశక్తి-విజయవాడ: సెంట్రల్ నియోజకవర్గంలో ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. దీంతో మొత్తం 20 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు.

మైలవరంలో 12 మంది

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం అసెంబ్లీ బరిలో 12 మంది నిలిచారు. ఎవరూ నామినేషన్లు ఉపసంహరించుకోలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

గాజు గ్లాసు గుర్తు కేటాయింపు

నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులు చింతపల్లి మనోహర్, వల్లభనేని వంశీకృష్ణమోహన్‌లకు గాజు గ్లాసు గుర్తు కేటాయించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ నవతరం పార్టీ అభ్యర్థి కృష్ణ కిషోర్, విజయవాడ సెంట్రల్ ఆంధ్రరాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థి గొల్లపల్లి శ్రీ ఫణిరాజ్‌కు, తూర్పు అఖిల భారత జైహింద్ పార్టీ అభ్యర్థి కె.దశరథ్‌కు, మైలవరం స్వతంత్ర అభ్యర్థి వల్లభనేని నాగ పవన్ కుమార్‌కు, జగ్గయ్యపేట స్వతంత్ర అభ్యర్థి బేరోతుల ప్రకాశరావులకు గాజు గ్లాసు గుర్తును ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కేటాయించారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో అవగాహన లేని జనసేన ఓటర్లు టిడిపికి వేయాల్సిన ఓట్లు గాజు గ్లాస్ గుర్తుపై వేస్తారని, తమ పార్టీకి ఇది నష్టం కలిగిస్తుందని ఆ పార్టీ నేతలు ఆందోళన చెందుతున్నారు.

సిపిఐ రోడ్ షో

కోటేశ్వరరావును గెలిపించాలని రామకృష్ణ పిలుపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎంతో ఘన చరిత్ర, ప్రజా చైతన్యం కలిగిన విజయవాడ నగర ప్రతిష్ఠ మరింత ఇనుమడించాలంటే స్థానిక కార్మిక నాయకుడు, ప్రజాబంధువు అయిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, సిపిఎం, ఇండియా వేదిక బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, విజయవాడ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం రాత్రి పశ్చిమ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. వన్‌టౌన్ పంజా సెంటర్ నుండి రోడ్ షో జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ 1952 సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ నుంచి తమ్మిన పోతరాజు, తరువాత కాలంలో ఉప్పలపాటి రామచంద్రరాజు, కె.సుబ్బరాజు, షేక్ నాసర్ వలి కంకి– కొడవలి గుర్తుపై పోటీ చేసి ఎమ్మెల్యేగా ఇక్కడి ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించేలా జరుగుతున్న ఈ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జి.కోటేశ్వరరావు గతంలో కార్పొరేటర్‌గా పనిచేసి ప్రజాసమస్యలను పరిష్కరించారని చెప్పారు. ప్రస్తుతం సీపీఐ విజయవాడ నగర కార్యదర్శిగా ఉండి నిత్యం ప్రజాసమస్యలపై పోరాటలు చేస్తున్నారన్నారు. రాజకీయ వ్యాపారం చేసే సుజనాచౌదరి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే చైతన్యవంతమైన విజయవాడ నగరం కూడా అమ్ముడుపోయిందనే చెడ్డ పేరు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, సీపీఎం నాయకులు బోయి సత్యబాబు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-విజయవాడ: జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లు అందుబాటులో ఉండే సమయం, స్థలం, ఫోన్ నంబరు వివరాలను మీడియా ద్వారా వెల్లడించడం జరిగిందని.. ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు లేదా విజ్ఞాపనలను అభ్యర్థులు అందించవచ్చని జనరల్ అబ్జర్వర్ మంజూ రాజ్‌పాల్ తెలిపారు. సంబంధిత ఆర్‌వో ద్వారా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. ప్రచారం సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని అభ్యర్థులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. సువిధ యాప్ ద్వారా అనుమతులు, సీ–విజిల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, ఈసీఐ డిజిటల్ వేదికలు తదితరాలపై జనరల్ అబ్జర్వర్ మంజూ రాజ్‌పాల్ అభ్యర్థులకు సూచనలు చేశారు.

ఎన్నికల ఫిర్యాదులు, విజ్ఞాపనలకు

అందుబాటులో అధికారులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఎన్నికల పరిశీలకులను కలిసి నేరుగా ఎన్నికలకు సంబంధించిన విజ్ఞాపనలు, ఫిర్యాదులు అందించవచ్చని కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విషయ తీవ్రత ఆధారంగా ఫోన్లలోనూ సంప్రదించవచ్చని తెలిపారు. మచిలీపట్నం లోక్‌సభ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ శాసనసభ స్థానాలకు సాధారణ పరిశీలకులు జాన్ కింగ్స్ లే (సెల్ నెంబర్ 8712693649)ను సంప్రదించవచ్చని తెలిపారు. ఆయన అతిథి గృహం మచిలీపట్నంలో బెల్ గెస్ట్ హౌస్, రూమ్ నెంబర్ 101గా ఆయన పేర్కొన్నారు. మచిలీపట్నం లోక్‌సభ స్థానం ఎన్నికల వ్యయ పరిశీలకులు మనీష్ కుమార్ చవడ (సెల్ నెంబర్ 8712693650) మచిలీపట్నంలో గెస్ట్ హౌస్, రూమ్ నెంబర్ 404లో అందుబాటులో ఉంటారని తెలిపారు. గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు శాసనసభ స్థానాలకు సాధారణ పరిశీలకులు నరహరి సింగ్ బంగర్ (సెల్ నెంబర్ 8712693654) గన్నవరం మండలం కేసరపల్లిలోని ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అతిథిగృహంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు శాసనసభ స్థానాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులు చవాన్ ప్రవీణ్ మోహన్ దాస్ (సెల్ నెంబర్ 8712693651) మచిలీపట్నంలో బెల్ గెస్ట్ హౌస్ రూమ్ నెంబర్ 401లో అందుబాటులో ఉంటారని తెలిపారు. గన్నవరం, గుడివాడ, పెడన శాసనసభ స్థానాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులు వికాస్ చంద్ర కరోల్ (సెల్ నెంబర్ 87126 93652) గన్నవరంలో ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అతిథిగృహంలో, మచిలీపట్నం లోక్‌సభ స్థానానికి పోలీస్ పరిశీలకులు ప్రసాద్ ప్రలాద్ అక్కనోరు (సెల్ నెంబర్ 8712693653) మచిలీపట్నంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.

రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టిన పార్టీలను ఓడించాలి

- సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉంగుటూరు : రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి వంత పాడుతూ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి మరోసారి రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టే అవకాశం కోసం మీ ముందుకు వస్తున్న వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేమండ, ముక్కపాడు, లంకపల్లి , మదిరపాడు, కొయ్యగూరపాడు, ఆముదాలపల్లి, పొణుకుమాడు, కొత్తూరు, ఉంగుటూరు, ఎలుకపాడు గ్రామాలలో మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి గొల్లు క్రిష్ణ తో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని పర్యటించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉంగుటూరులో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అదికారంలో ఉన్న వైసిపి సంక్షేమ పథకాలే పరమావధి అనే విధంగా పరిపాలన సాగిస్తూ రాష్ట్రానికి అభివద్ధి లేకుండా చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో 23 ఎంపి స్థానాలు వైసీపీ కి ఇస్తే ప్రత్యేక హెూదా తెస్తానని నమ్మించి ఎంపి స్థానాలు గెలిచి బిజెపి కి తాకట్టు పెట్టిన విషయం గమనించాలన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని సాధించింది లేదన్నారు. ఉదాహరణకు నూతన విద్యా విధానం, విద్యుత్ చట్ట సవరణ ద్వారా స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కు రంగం సిద్ధం చేసింది అన్నారు. మతోన్మాద బిజెపి అవలంబిస్తున్న విధానాలతో జత కడుతున్న టిడిపి జనసేన, వైసీపీ లను ఓడించాలని ఇండియా వేదిక ఏర్పాటు ద్వారా దేశాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు వెన్నూతల గ్రామ సర్పంచ్ టి వి రామ్మోహన్ రావు, సిపిఎం మండల పార్టీ నాయకులు పిల్లి రాజారావు, మాగంటి సాంబశివరావు, పులి శ్రీనివాస రావు, సలీం, సుబ్బారెడ్డి, కె రామరాజు పాల్గొన్నారు.

కళ్ళం వెంకటేశ్వరరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్ధి కళ్ళం వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం గన్నవరం సొసైటీ పేటలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు అనుమోలు వెంకటేశ్వం రావు, కాట్రగడ్డ జోషి మాట్లాడుతూ మోడీ దేశం లో మత కల్లోలం సష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. దేశంలోని పేద ప్రజలను నోట్లో మట్టి కొట్టి కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. సీపియం నాయకులు గుండె మెడ ఉదయభాస్కరరావు, పటాన్ సర్దార్, సిపిఐ నాయకులు విజయరావు, చాంగంటిపాటి భవాని ప్రసాద్, నూతక్కి మోహనరావు, చాంగంటిపాటి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. అదేవిధంగా బుద్ధవరం రోడ్డు, గౌడ పేట, జగదీశ్వరరావు కాలనీ ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న దృశ్యం



గన్నవరంలో వైసిపి కండువాలు కప్పుతున్న ఎంఎల్ఎ వంశీ

పలుచోట్ల వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆధ్వర్యంలో గన్నవరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన చేపల సొసైటీ సభ్యులు దాదాపు 300 మంది వైసీపీలో చేరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం పాటుపడాలని కోరారు. కార్యకర్తలకు తాను ఎప్పుడు అండగా ఉంటాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద కోడూరు మండలం సాలెంపాలెం, నారేపాలెం, నక్కవానిదారి గ్రామాలకు చెందిన జనసేనచ టిడిపి కార్యకర్తలు 150 కుటుంబాల వారు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పట్ల ఆయన ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వాసం కలిగి ఉన్నారని దానికి ఈ చేరికలే నిదర్శనం అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చినందున ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు బందరు పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించవలసిందిగా రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు పరిచే మాధవరావు, మాజీ కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ముదినేని చంద్రరావు, జిల్లా రైతు విభాగం నాయకులు కొండవీటి వెంకటనారాయణ, అవనిగడ్డ మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు :** కోడూరు మండలంలోని లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గల నక్కవానిదారి గ్రామానికి చెందిన 14 కుటుంబాల వారు ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఐదేళ్ల పాలనలో తాను నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు కరోనా లాంటి విపత్కర సమయంలో కూడా ప్రజల మధ్య ఉంటూ భరోసా కల్పించిన విషయాన్ని రమేష్ బాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోడూరు- అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణం, చుక్కల భూముల సమస్యను పరిష్కరించిన తర్వాతే మళ్లీ ఓటుకు వస్తానని చెప్పానని, ప్రస్తుతం ఆ హామీలు నెరవేర్చగలిగానని ధైర్యంగా చెప్తున్నానని రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ 19,16వ వార్డులకు చెందిన 100మంది వైసిపి నుండి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్‌లతో, కలసి వెనిగండ్ల రాము వైసీపీ నాయకులకు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ విత్ డ్రా

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో తనను నిలబెట్టి వంశీని ఓడించాలని కొందరు చూస్తున్నారని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రాఘవేంద్రరావు చెప్పారు. పార్టీ అభ్యర్థిగా వేసిన నామినేషన్‌ను సోమవారం ఆయన విత్ డ్రా చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో కాపులందరూ వల్లభనేని వంశీకి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. తాను విజయవాడ కాపు సంఘం నాయకుడు గా అనేక సేవలు అందించినట్లు తెలిపారు.

ప్రతిభచాటిన విద్యార్థినులకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి విద్యనభ్యసించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం, నాదెళ్లవారిపాలెం ఎస్సీకాలనీలో పది, ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన మేడేపల్లి జ్యోతి శ్రీ, తెనాలి అంకిత, నీలా దివిజన శ్రీ లకు గ్రామంలో పౌర సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ కు విద్య ద్వారానే ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని, విద్య ద్వారా సాధించిన తన యొక్క అత్యద్భుత ప్రతిభ వలననే భారత రాజ్యాంగాన్ని నిర్మించే అవకాశం వచ్చిందన్నారు. ప్రతిభను అడ్డుకోవడం ఎవరికి సాధ్యం కాదన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఏర్పరచుకున్న లక్ష్యాలను సాకారం చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరికె నాగరాజు,మేడేపల్లి నాగ శ్రీనివాసరావు, సుబ్బారావు, మద్దాల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వెనిగండ్ల రోడ్ షో

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని గుడివాడ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం అంగలూరు సెంటర్లో ప్రారంభమై చంద్రాల, విన్నకోట, శేరీ దగ్గు మిల్లి, కూరాడ, శేరికలపూడి గ్రామాల్లో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గడిచిన కాలంలో గుడివాడ నియోజక వర్గం ఏ మాత్రం అభివద్ధి చెందలేదని, కూటమి అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఐదేళ్లలో గుడివాడ నియోజక వర్గాన్ని అభివద్ధిపరిచి రూపు రేఖలు మార్చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్ రావు, టిడిపి పార్టీమండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,సాయన పుష్పవతి,కొడాలి రామరాజు, పేర్ని జగన్, బుల్లా త్యాగరాజ్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న వెనిగండ్ల రాము

కెయులో స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరు పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల పరిశీలకులు సోమవారం కష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి, వివిధ నియోజకవర్గాలకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లు పరిశీలించారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజక వర్గంతో పాటు మచిలీపట్నం అసెంబ్లీ, పెడన, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులు జాన్ కింగ్స్‌లే,గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులు నరహరి సింగ్ బంగర్,గుడివాడ, గన్నవరం, పెడన, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులు వికాస్ చంద్ర కరోల్ స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ హాళ్లు ఏర్పాట్లు పరిశీలించారు.ఏడి సర్వే మనీషా త్రిపాఠి వివిధ నియోజకవర్గాలకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లు, వాటి ప్రణాళికలు పరిశీలకులకు వివరించారు.కష్ణ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ఎన్నికల పరిశీలకులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఏ ఎస్ పి ఎస్ వి డి ప్రసాద్, బందరు డి.ఎస్.పి ఎండి అబ్దుల్ సుభాన్, కష్ణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె శోభన్ బాబు, సైట్ ఇంజనీర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు నాశనం : యనమల


ప్రజాశక్తి-గన్నవరం : ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు సర్వనాశనం అయిందని టీడీపీ సీనియర్ నాయకులు యనమల రామకష్ణుడు మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధిని, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలన్నా రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం చారిత్రక అవసరం అన్నారు. అనంతరం గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. ప్రత్యేక ప్రణాళిక ద్వారా గన్నవరం నియోజకవర్గ రూపురేఖలు మార్చుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

జూన్ 10 నుంచి రాత పరీక్షలు

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రం లోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ పోస్టులకు సంబంధించి వ్రాత పరీక్ష జూన్ 10, 11, 12 తేదీలలో నిర్వహిస్తామని ఉపాధి , శిక్షణా శాఖ డైరెక్టర్ డా. బి. నవ్య ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ జూన్ 6 నుండి ప్రారంభించవలసిన ఈ వ్రాత పరీక్షలు స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ వారు నిర్వహించు జూనియర్ ఇంజినీరింగ్ పరీక్షలు ఉన్నందున వారి అభ్యర్థన మేరకు రాత పరీక్షలు తేదీలను మార్పు చేశామని, జూన్ 10, 11, 12 తేదీలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామని డైరెక్టర్ తెలిపారు. ఈ పోస్టులకు మార్చి, 20 వ తేదీ వరకూ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఈ పరీక్షల తేదీ మార్పులను గమనించగలరని పేర్కొన్నారు.పూర్తి వివరాలు సంబంధిత వెబ్ సైట్‌లో చూడాలని డైరెక్టర్ డా. బి. నవ్య తెలిపారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
30 ఏప్రిల్ 2024

అవనిగడ్డ బరిలో 12 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-అవనిగడ్డ :అవనిగడ్డ నియోజకవర్గంలో ఒక్కరు ఇండిపెండెంట్ అభ్యర్థి మండలి వెంకట్రావు తన నామినేషన్ను విత్ డ్రా చేసుకోవడంతో 12 మంది పోటీలో మిగిలినట్లు రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం పోటీలు నుండి తప్పుకునే అభ్యర్థులకు ఆఖరి గడువు కావడంతో అవనిగడ్డ నియోజకవర్గంలో ఒక్కరు మాత్రమే పోటీ నుంచి తప్పుకోగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి, బహుజన సమాజ్ పార్టీ తరపున గుంటూరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సింహాద్రి రమేష్ బాబు, జై భీమ్ భారత్ పార్టీకి చెందిన సముద్రాల అంబేద్కర్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా కు చెందిన ముంగర వెంకట నాంచారయ్య, జనసేన పార్టీకి చెందిన మండలి బుద్ధ ప్రసాద్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బోయిన బుద్ధ ప్రసాద్, జాతీయ జనసేన పార్టీకి చెందిన వెంట్రుప్రగడ ఆనంద కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నాదెండ్ల గిరిధర్ నాయుడు, తానంకి చంటి, నీల మనోహర్ బాబు, మతి పుష్ప కుమార్ పోటీల్లో ఉన్నట్లు తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించవలసి ఉందని రిటర్నింగ్ అధికారి తెలిపారు.



పెనమలూరులో ఒక నామినేషన్ ఉపసంహరణ

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పెదఓ గిరాల గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సతీష్ మాత్రమే తన నామినేషన్ ఉపసంహరించు కున్నట్లు అధికారులు సోమవారం తెలిపారు. పెనమ లూరు నియోజకవర్గం నుండి 11 మంది అభ్యర్థులు బరి లో ఉన్నారు.

గుడివాడ ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ అసెంబ్లీ అభ్యర్థులుగా దాఖలైన నామినేషన్లలో 12 అభ్యర్థులు పోటిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన పార్టీలతోపాటు ఎన్నికల నిబంధనల ప్రకారంగా ఉన్న 12 మంది అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు అమె తన ప్రకటనలో తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లా అభ్యర్థులు

జగ్గయ్యపేట
ఉదయభాను (వైసిపి)
శ్రీరాం తాతాయ్య (టిడిపి)
కంతేటి అప్పారావు (కాంగ్రెస్)

మైలవరం
తిరుపతిరావు (వైసిపి)
వసంత కృష్ణప్రసాద్ (టిడిపి)
బొర్రా కిరణ్ (కాంగ్రెస్)

నందిగామ
జగన్‌మోహనరావు (వైసిపి)
తంగిరాల సౌమ్య (టిడిపి)
మందా వజ్రయ్య (కాంగ్రెస్)

తిరువూరు
స్వామిదాసు (వైసిపి)
శ్రీనివాసరావు (టిడిపి)
తాంతాయా కుమారి (కాంగ్రెస్)

విజయవాడ ఎంపి అభ్యర్థులు
కేశినేని నాని (వైసిపి)
కేశినేని చిన్ని (టిడిపి)
వల్లూరి భార్గవ్ (కాంగ్రెస్)

సెంట్రల్
వెలంపల్లి శ్రీనివాసరావు (వైసిపి)
బొండా ఉమా టిడిపి)
సిహెచ్ బాబురావు (సిపిఎం)

తూర్పు
దేవినేని అవినాష్ (వైసిపి)
గద్దె రామ్మోహనరావు (టిడిపి)
పి.నాంచారయ్య (కాంగ్రెస్)

పశ్చిమ
షేక్ ఆసిఫ్ (వైసిపి)
సుజనా చౌదరి (టిడిపి)
కోటేశ్వరరావు (సిపిఐ)


హ్యాట్రిక్ నేతల చిరునామా అవనిగడ్డ

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం 1955లో ఏర్పడింది. అప్పటినుండి 15 సార్లు ఎన్నికలు జరిగాయి. గెలిచిన అభ్యర్థుల్లో ముగ్గురు హ్యాట్రిక్ సాధించారు. 1972లో ఈ నియోజకవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. మండలి వెంకట కృష్ణారావును ఏకగ్రీవంగా ఎన్నుకుని ఉమ్మడి కష్ణాజిల్లాలో ఏకగ్రీవమైన తొలి నియోజకవర్గంగా అవనిగడ్డగా గుర్తింపు పొందింది. ఇక్కడ విజయం సాధించిన దాదారు ప్రతి అభ్యర్థి మంత్రులుగా పనిచేశారు. గెలిచిన అభ్యర్థి పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి రావడం విశేషం. 1999, 2009 తప్ప మిగిలిన అన్ని సందర్భాల్లోనూ గెలిచిన అభ్యర్థుల పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. దేశ స్వాతంత్ర్యానంతరం ద్విసభ్య నియోజకవర్గంగా అవనిగడ్డ, నిడుమోలు నియోజకవర్గాలు ఉండేవి. 1952లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగా గుంటూరు బాపనయ్య నిడుమోలు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించగా, అవనిగడ్డకు చంద్ర రామలింగయ్య ప్రాతినిధ్యం వహించారు. అప్పటినుండి 1972 వరకు కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్యనే ప్రధాన పోటీ కొనసాగింది. 1955లో యార్లగడ్డ శివరాం ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేయగా, ఆయనకు ప్రత్యర్థిగా కమ్యూనిస్టు పార్టీ తరపున చంద్ర రాజేశ్వరరావు పోటీ చేశారు. రెండు దఫాలుగా 1962 ఎన్నికల్లో కూడా సనక బుచ్చి కోటయ్యపై శివరాం ప్రసాద్ విజయం సాధించారు. 1967లో జరిగిన ఎన్నికలలో శివరాం ప్రసాద్... సనక బుచ్చి కోటయ్యపై విజయ సాధించారు. 1972లో మండలి వెంకట కష్ణారావు కాంగ్రెస్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1978లో మండలి వెంకట కష్ణారావు జనతా పార్టీ అభ్యర్థి సైకం అర్జున్‌రావుపై విజయం సాధించారు. 1982లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించగా, మొదటిసారిగా 1983లో జరిగిన ఎన్నికల్లో రాంప్రసాద్ టిడిపి నుండి పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ నుండి మండలి వెంకట కష్ణారావు పోటీ చేశారు. రాం ప్రసాద్‌పై వెంకట కృష్ణారావు విజయం సాధించారు. 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో సింహాద్రి సత్యనారాయణరావు తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి మండలి వెంకటకష్ణారావుపై విజయం సాధించారు 1989లో కూడా సింహాద్రి సత్యనారాయణరావు... మండలి వెంకటకష్ణారావుపై గెలుపొందారు. 1994లో కూడా సింహాద్రి సత్యనారాయణరావు... మండలి బుద్ధప్రసాద్‌పై విజయం సాధించారు. ఇలా నియోజకవర్గంలో ముగ్గురు నేతలు యార్లగడ్డ శివరాం ప్రసాద్, మండలి వెంకట కష్ణారావు, సింహాద్రి సత్యనారాయణరావు హ్యాట్రిక్ విజయాలు సాధించారు ముగ్గురూ మంత్రులుగా కూడా పనిచేశారు. 1999లో మండలి బుద్ధప్రసాద్.... టిడిపి అభ్యర్థి బూరగడ్డ రమేష్ నాయుడుపై విజయం సాధించారు. అయితే అప్పట్లో టిడిపి అధికారంలోకి వచ్చింది. 2004 ఎన్నికల్లో కూడా బుద్ధప్రసాద్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి, టిడిపి అభ్యర్థి బూరగడ్డ రమేష్ నాయుడుపై విజయం సాధించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో బుద్ధ ప్రసాద్ పశుసంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికలలో బుద్ధప్రసాద్‌పై టిడిపి అభ్యర్థి అంబటి బ్రాహ్మణయ్య విజయ సాధించారు. ప్రజారాజ్యం పార్టీ తరపున సింహాద్రి రమేష్‌బాబు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. 1999, 2009 సందర్భాల్లో మాత్రమే గెలిచిన అభ్యర్థుల పార్టీలు అధికారంలో లేకుండా పోయాయి. మిగిలిన అన్ని సందర్భాల్లోనూ గెలిచిన అభ్యర్థుల పార్టీలే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాయి. వారంతా మంత్రులుగా పనిచేశారు. 2013లో అంబటి బ్రాహ్మణయ్య మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. బ్రాహ్మణయ్య తనయుడు, అంబటి శ్రీహరి ప్రసాద్ టిడిపి తరపున పోటీ చేశారు. ప్రధాన పార్టీలేవీ తమ అభ్యర్థులను పోటీలోకి దించలేదు. స్వతంత్ర అభ్యర్థిగా సైకం రాజశేఖర్ పోటీ చేశారు. ఆయనపై శ్రీహరి ప్రసాద్ విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి తరపున మండలి బుద్ధ ప్రసాద్, వైసిపి తరపున సింహాద్రి రమేష్ బాబు పోటీ చేశారు. మండలి విజయం సాధించారు. 2019లో జరిగిన ఎన్నికలలో సింహాద్రి రమేష్ బాబు... మండలి బుద్ధ ప్రసాద్‌పై విజయం సాధించారు.


గుంటూరు బాపనయ్య


మండలి వెంకట కృష్ణారావు


సింహాద్రి సత్యనారాయణ



సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజారిటీ
దివి నియోజకవర్గం					
1952 (ద్విసభ)	జి.బాపనయ్య	సిపిఐ	వి.కూర్మయ్య	కాంగ్రెస్	26,568
	సిహెచ్.రామలింగయ్య	సిపిఐ	వై.శివరామప్రసాద్	ఇండి	11,957
1955 (ద్విసభ)	వై.శివరామ ప్రసాద్	కాంగ్రెస్	సి.రాజేశ్వరరావు	సిపిఐ	17,533
	ఎన్.రాజేశ్వరరావు	కాంగ్రెస్	జి.బాపనయ్య	సిపిఐ	20.016
అవనిగడ్డ					
1962	వై.శివ రామప్రసాద్	కాంగ్రెస్	ఎస్.బుచ్చి కోటయ్య	సిపిఐ	2,992
1967	వై.శివరామప్రసాద్	కాంగ్రెస్	ఎస్.బుచ్చి కోటయ్య	సిపిఎం	8,363
1972	మండలి వెంకట కృష్ణారావు	కాంగ్రెస్	ఏకగ్రీవం	----	---
1978	మండలి వెంకట కృష్ణారావు	కాంగ్రెస్	సైకం అర్జునరావు	జనతా	487
1983	మండలి వెంకట కృష్ణారావు	కాంగ్రెస్	వి.శివరామప్రసాద్	టిడిపి	8,262
1985	సింహాద్రి సత్యనారాయణ	టిడిపి	మండలి వెంకట కృష్ణారావు	కాంగ్రెస్	6,233
1989	సింహాద్రి సత్యనారాయణ	టిడిపి	మండలి వెంకట కృష్ణారావు	కాంగ్రెస్	167
1994	సింహాద్రి సత్యనారాయణ	టిడిపి	మండలి బుద్ధప్రసాద్	కాంగ్రెస్	5,377
1999	మండలి బుద్ధప్రసాద్	కాంగ్రెస్	వి.రమేష్ నాయుడు	టిడిపి	794
2004	మండలి బుద్ధప్రసాద్	కాంగ్రెస్	వి.రమేష్ నాయుడు	టిడిపి	8,482
2009	అంబటి బ్రాహ్మణయ్య	టిడిపి	మండలి బుద్ధప్రసాద్	కాంగ్రెస్	417
2013 (ఉఎ)	అంబటి హరిప్రసాద్	టిడిపి	సైకం రాజశేఖర్	ఇండి	41,678
2014	మండలి బుద్ధప్రసాద్	టిడిపి	సింహాద్రి రమేష్ బాబు	వైసిపి	5,958
2019	సింహాద్రి రమేష్ బాబు	వైసిపి	మండలి బుద్ధప్రసాద్	టిడిపి	20,725

నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య

2014 జరిగిన నియోజకవర్గ పునర్విభజన అనంతరం చల్లపల్లి, ఘంటసాల మండలాలు అవనిగడ్డ నియోజకవర్గంలో కలిశాయి. మొత్తం ఆరు మండలాలు నియోజకవర్గంలో ఉన్నాయి. మొత్తం జనాభా 2,63,771 కాగా, ఓటర్లు 2,11,164 మంది ఉన్నారు.

కృష్ణాజిల్లా అభ్యర్థులు

అవనిగడ్డ
రమేష్‌బాబు (వైసిపి)
మండలి బుద్ధప్రసాద్ (జనసేన)
అందె శ్రీరామ్‌మూర్తి (కాంగ్రెస్)

గన్నవరం
వల్లభనేని వంశీ (వైసిపి)
యార్లగడ్డ వెంకట్రావు (టిడిపి)
కళ్లం వెంకటేశ్వరరావు (సిపిఎం)

గుడివాడ
కొడాలి నాని (వైసిపి)
వెనిగండ్ల రాము (టిడిపి)
వడ్డాది గోవిందరావు (కాంగ్రెస్)

బందరు
పేర్ని కిట్టు (వైసిపి)
కొల్లు రవీంద్ర (టిడిపి)
అబ్దుల్ మహీన్ (కాంగ్రెస్)

మచిలీపట్నం ఎంపి అభ్యర్థులు
సింహాద్రి చంద్రశేఖరం ావు (వైసిపి)
బాలశౌరి (జనసేన)
గొల్లు కృష్ణ (కాంగ్రెస్)

పామర్రు
కైలే అనిల్‌కుమార్ (వైసిపి)
వర్ల కుమార్‌రాజా (టిడిపి)
డివై దాస్ (కాంగ్రెస్)

పెడన
ఉప్పాల రాము (వైసిపి)
కాగిత కృష్ణప్రసాద్ (టిడిపి)
నాగరాజు (కాంగ్రెస్)

పెనమలూరు
జోగి రమేష్ (వైసిపి)
బోడే ప్రసాద్ (టిడిపి)
సుబ్రహ్మణ్యం (కాంగ్రెస్)

వ్యాపారులకు ఒరగబెట్టిందేమి లేదు

24వ డివిజన్లో సిపిఎం సెంట్రల్ అభ్యర్థి బాబురావు, ఇండియా వేదిక నేతల ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ : వ్యాపారుల ప్రతినిధులమని చెప్పుకుంటున్న వైసిపి, తెలుగుదేశం నేతలు నగరంలోని వ్యాపారులకు చేసిందేమీ లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నగరంలోని వ్యాపారాలు దెబ్బతిన్నాయని ఇండియా వేదిక బలపరిచిన సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. నియోజకవర్గం లోని 24వ డివిజన్ కస్తూరిబాయిపేట, గిరిపురం, సీతారాంపురం తదితర ప్రాంతాల్లో ఇండియా వేదిక పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నేతలు, సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి సిహెచ్ బాబురావుతో కలిసి విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆయా సెంటర్లలో ప్రజలతో నాయకులు ముచ్చటించారు. ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థి బాబూరావుకు ఓట్లు వేసి గెలిపించినట్లయితే, అసెంబ్లీలో ప్రజల వాణిని వినిపించి, నియోజకవర్గం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తారని ఆయా పక్షాల నేతలు అన్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రజా ఎజెండా లేక వైసీపీ, తెలుగుదేశం నేతలు కుల విద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ది పొందటానికి ప్రయత్నించటం సిగ్గుచేటని మండి పడ్డారు. వ్యాపారుల ప్రతినిధులమని చెప్పుకుంటున్న వైసిపి, తెలుగుదేశం నేతలు నగరంలోని వ్యాపారులకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నగరంలోని వ్యాపారాలు దెబ్బతిన్నాయన్నారు. మోడీ తెచ్చిన పెద్ద నోట్ల రద్దు, జిఎస్టి, చిల్లర వర్తకంలోకి బడా కంపెనీల ప్రవేశం వలన చిన్న, మధ్య తరగతి వ్యాపారాలు, పరిశ్రమలు దెబ్బతిని చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మీసాల రాజేశ్వరరావు, సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కెవి భాస్కరరావు, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నేతలు పివి ఆంజనేయులు, కె సరోజ, పి కృష్ణ, వై సుబ్బారావు, పి మురహరి, చిన్నారావు, క్రాంతి, రమణ, గురుమూర్తి, గౌరి వినోద్ కుమార్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార హోరు

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- అవనిగడ్డ కాంగ్రెస్ అభ్యర్థి అందె శ్రీరామ్మూర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం అభ్యర్థి అందె శ్రీరామ్ మూర్తి అన్నారు. సోమవారం అవనిగడ్డ లోని ప్రధాన సెంటర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల యజమానులకు వాహనదారులకు కరపత్రాలు పంచుతూ ఓట్ల అభ్యర్థించారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని ప్రజల ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రజలు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కాంగ్రెస్ గెలుపే అన్నారు. అందువల్ల అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనకు అలాగే మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొల్లు కృష్ణకు ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోరాటాల పురిటిగడ్డగా పేరుగాంచిన దివిసీమలో తనకు సిపిఎం సిపిఐ ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేయడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు ది డ్ల వీర రాఘవులు చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు అందె లెనిన్ తదితరులు పాల్గొన్నారు


ప్రచారం నిర్వహిస్తున్న అందె శ్రీరామ్మూర్తి

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల పరిశీలన



ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలోని మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి సోమవారం మైల వరం నియోజకవర్గం జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కట్టుబ డిపాలెం, కవులూరు ,వెలగలేరు, ముత్యాలంపాడు, అత్కూరు, చెవుటూరు, వెంకటాపురం, కుంటముక్కల, గుర్రాజుపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని కవులూరు గ్రామంలో గ్రామస్తులతో సంభాషించి ప్రోత్సహించారు. ఓటు ప్రాముఖ్యత, వోటర్ భాద్యత, మన ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్, బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్, రాష్ట్ర సరిహద్దు గరికపాడు వద్ద అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును ఆదివారం రాత్రి విజయవాడ నూతన పోలీస్ కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని వివరాలడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఇబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెట్టెం రఘురాం

ల్యాండ్ టైటిలింగ్ చట్టం దారుణం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రైతులు, ప్రజల భూములను కైంకర్యం చేసేందుకే జగన్ మోహన రెడ్డి దుర్మార్గమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్ అన్నారు పట్టణంలోని రఘురాం స్వగృహంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం కూడా అనేక దశాబ్దాల పాటు అభివద్ధికి దూరమవుతూ ఉన్న పరిస్థితి నేడు కనపడుతుందని, ఇన్నాళ్లుగా జగన్ చేసిన విధ్వంసం, దోపిడీ, అవినీతి, భూ కబ్జా ఇవన్నీ చాలవన్నట్టుగా మే 1వ తేదీ నుంచి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ (భూ యాజమాన్య హక్కు పత్రం) అమల్లోకి వస్తుందన్నారు. ఇది దుర్మార్గమైన చట్టం అన్నారు. రైతుల భూములకు ఏమాత్రం భద్రత లేని పరిస్థితి, పోయిన అక్టోబర్‌లో చట్టం చేశారన్నారు. మే1 నుంచి అమల్లోకి రానుందన్నారు. దాదాపు 16 రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అమలుకు ఉత్తర్వులిచ్చారని, రాబోయే 15 రోజుల్లో అన్ని రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఈ చట్టాన్ని అమలు చేయాలని చెబుతున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇది ఒక దోపిడీ చట్టమన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎంవిఆర్ చౌదరి, టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికీ మధ్య

వారధిగా ప్రజా మేనిఫెస్టో

ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కర్లపాటి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గత మూడు దశాబ్దాలుగా ఎన్నికల నిఘా వేదిక (ఎలక్షన్ వాచ్) ఆంధ్ర ప్రదేశ్ పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం పెంపుదలే లక్ష్యంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ పాలనలో పారదర్శకత జవాబుదారీతనం కోసం అనేక సంస్కరణలకు పాటు పడుతుందని ఎన్నికల మెగా వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నిఘా వేదిక అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు మధ్య వారధిగా, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతుందన్నారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రజా మేనిఫెస్టోను రూపొందించారని, ఈ మేరకు మేనిఫెస్టో కాపీలను విలేకరులకు అందజేశారు. ప్రజా మేనిఫెస్టో కాపీలను 175 నియోజకవర్గాలలోని తమ నిఘా వేదిక కన్వీనర్ల ద్వారా రాష్ట్ర, జాతీయ పార్టీల అభ్యర్థులకు ఆయా నియోజకవర్గాల్లోని స్థానిక సమస్యలను కూడా ప్రస్తావిస్తూ అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్‌గా రాష్ట్రంలోని పలు పార్టీల అధ్యక్షులకు ఈమెయిల్ ద్వారా కూడా పంపించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోతో పాటు ప్రజా మేనిఫెస్టోని కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు.



జోరుగా అభ్యర్థుల ప్రచారం

రెడ్డిగూడెంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో రాఘవాపురం, రెడ్డిగూడెం సెంటర్‌లో టీడీపీ మైలవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాదు, పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ విజయం కోసం వసంత శిరీష, సాయి ధీమంత్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు, చాట్ల చందా, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయం కోసం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి మద్దులపర్వ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలంకి సురేష్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామినేని కుటుంబం ప్రచారం

జగ్గయ్యపేట: పట్టణంలోని ఆదివారం రాత్రి విలియంపేటలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను చేసిన అభివద్ధిని తెలియపరుస్తూ ఉదయభాను సోదరీమణులు జయశ్రీ, బేబీ, వారి కుమార్తె పద్మ ప్రియాంక ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీగా కేశినేని నానిని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయభానుని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. పట్టణంలోని 3వ వార్డు వెంకటగిరి గుట్ట ప్రాంతంలో ఉదయభాను సతీమణి సామినేని విమలభాను, వారి సోదరీమణులు జయశ్రీ, బేబీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, జగ్గయ్యపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా కేసినేని నానిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా సామినేని ఉదయభానుని గెలిపించాలని ప్రజలను కోరారు.

ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశకి - జగ్గయ్యపేట: మండలంలోని బూదవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులతో జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపించి అనంతరం విజయవాడ పార్లమెంట్ టిడిపి ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)ని, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు (శ్రీరాం రాజగోపాల్ తాతయ్య) సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వైసిపి అభ్యర్థి సామినేని ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎనడూ లేనివిధంగా జగ్గయ్యపేట పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం కాబట్టే ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి ఓటు అడిగే హక్కు తమకుందని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 22వ వార్డ్ డంగుమిల్లు సమీపంలో సామినేని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కేశినేనిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందించారని అన్నారు. నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేశానని తెలిపారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

ప్రజాశక్తి - కంచికచర్ల : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని నందిగామ వైసిపి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి గడచిన 5 ఏళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ, మరోసారి గెలిపించి అవకాశం ఇస్తే నందిగామ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. 20 ఏళ్లలో ఏ ప్రభుత్వంలో చేయని అభివృద్ధి 5 ఏళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో చిత్తశుద్ధితో పనిచేసి అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా అమలు కావాలంటే జగన్‌ను మరోసారి గెలిపించుకోవాలని కోరారు.

ఇండియా వేదిక ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థులు కర్నాటి అప్పారావు, వల్లూరు భార్గవ్ పిలుపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బిజెపిని బలపరుస్తున్న తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను చిత్తు చిత్తుగా ఓడించి ఇండియా వేదిక ఎమ్మెల్యే, ఎంపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు, ఎంపి అభ్యర్థి వల్లూరు భార్గవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సోమవారం ఇండియా వేదిక ఆధ్వర్యంలో చెరువు బజార్ ముక్త్యాల రోడ్, బస్టాండ్ కూడలి, బలుసుపాడు రోడ్, చెరువు బజార్‌లలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ కూడలిలో అభ్యర్థులు మాట్లాడుతూ దేశంలో కులాన్ని, మతాన్ని విడదీసి పాలించింది బిజెపి ప్రభుత్వం అని, దేశంలో ఏమైనా డ్యాంలను నిర్మించారా దేవుడు ఫోటోలు పెట్టి ఓట్లు అడిగే దుస్థితికి బిజెపి దిగజారిందని విమర్శించారు. సిపిఎం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించి, ఇండియా కూటమి బలపరిచిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో జగ్గయ్యపేట సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, వత్సవాయి మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సిపిఎం నాయకులు షేక్ గౌస్‌మియా, మండేపూడి చంద్రశేఖర్, రావెళ్ల శేషు, కోట రవికుమార్, పటేల్, సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి అంబాజీ శివాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాచేపల్లి వీరభద్రరావు, కె.నాగేశ్వరరావు, ఎం.ధనుంజయరావు, సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు వల్లభనేని గిరి ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : లక్ష్మీపురం గ్రామం ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడిగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఎన్నారై వల్లభనేని గిరి ఆధ్వర్యంలో వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. భవిష్యత్తు బాగుండాలంటే బాబు రావాలని ఎన్నికల ప్రచారం చేస్తు ఓట్లను అభ్యర్థించారు.

జగన్మోహనరావు విజయాన్ని కాంక్షిస్తూ పర్యటన

ప్రజాశక్తి - చందర్లపాడు : ఆంధ్రప్రదేశ్‌లో జరుగు సార్వత్రిక ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాదిగ చందర్లపాడు మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి జగన్మోహనరావుని గెలిపించాలని కోరుతూ, తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పది ఏండ్లు దేశంలో అధికారంలో ఉండి వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసిన మోడీ, మరోసారి అధికారాన్ని కట్టబెడితే వర్గీకరణ చేస్తామని చెప్పడం మరోసారి మోసంచేయడమేనని అన్నారు. వర్గీకరణ అక్కర్లేదు మాదిగలకు ప్యాకేజీ ఇస్తానని మాట్లాడిన చంద్రబాబు నాయుడు ఈ రోజు వర్గీకరణ పాట పాడుతూ మాదిగలను మరోసారి మోసం చేయడానికి సిద్ధపడ్డాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వెంకటరత్నం మాదిగ,చందర్లపాడు మండల ఇంచార్జ్ మాదిగ, కోట సత్యానందం మాదిగ, సంఘం రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.


జగ్గయ్యపేటలో కాంగ్రెస్ అభ్యర్థి కర్నాటి ప్రచారం



జగ్గయ్యపేటలో కాంగ్రెస్ అభ్యర్థి కర్నాటి ప్రచారం

నల్లగట్ల స్వామి దాస్ ప్రచారం

ప్రజాశక్తి విస్సన్నపేట : విసన్నపేట మండలం జానలగడ్డ, పుట్రెల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ఆధారంగా ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకు ప్రచారంలో పాల్గొన్న తిరువూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తోటమూలలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గంపలగూడెం: సోమవారం రాత్రి ఎన్డీఏ అభ్యర్థుల గెలుపును కోరుతూ, పెద్దకొమెర–తోటమూల ఆ కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సంబంధిత కరపత్రాలను అందజేశారు.

అభ్యర్థుల గెలుపును ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుని కాంక్షిస్తూ, కనుమూరులో ఆ పార్టీ నాయకులు చెరుకు నరసారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎంపీ అభ్యర్థి కేసినేని శ్రీనివాస్ (నాని) ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసులకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నల్లగట్ల స్వామిదాస్ ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి మాజీ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. తిరువూరు నగర పంచాయతీలోని 19వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాస్‌కు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సుధారాణి విజ్ఞప్తి చేశారు.

మానిఫెస్టోతో పేదలకు మేలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : వైసిపి ఎన్నికల మానిఫెస్టో పేదలకు ఎంతో మేలు చేస్తుందని వైస్ ఎంపిపి చాట్ల రాబర్ట్ అన్నారు. సర్పంచి మల్లాది రాణి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధ్యమయ్యే వాటిని మాత్రమే తాము మానిఫెస్టో గా తెచ్చామని తెలిపారు.

నేడు కాంగ్రెస్ ప్రచార యాత్ర

ప్రజాశక్తి - వత్సవాయి : మంగళవారం మండలంలోని దేచుపాలెం, మంగళ్ళు, గోపినేనిపాలెం, చిన్న మోదుగు పల్లి, పెద మోదుగుపల్లి, రామచంద్రపురం, ఇందుకుపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థి కర్నాటి అప్పారావు ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు పార్టీ కార్యాలయం నుండి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచార యాత్రలో సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, సిపిఐ నాయకులు శివాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. విజయవంతం చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - మైలవరం : ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గం సాధారణ పరిశీలకులు నరేంద్ర సింగ్ బాలి అన్నారు. జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కట్టుబడిపాలెం, కవులూరు, వెలగలేరు, ముత్యాలంపాడు, ఆత్కూరు, చెవుటూరు, వెంకటాపురం, కుంటముక్కల, రాజుపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13 జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామని సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. ఓటును ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు.

డయల్ యువర్ డిఎం కార్యక్రమం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ ఎపిఎస్ ఆర్‌టిసి డిపోలో మంగళవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించ బడుతుందని చెప్పారు. అందువల్ల నియోజక వర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోను ద్వారా ఇవ్వవలసిందిగా తెలిపారు. ప్రయాణికులు 9959 225 466 నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవలసిందిగా డిఎం కోరారు.

పోలీసు స్టేషను తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పోలీసు స్టేషన్‌ను సోమవారం ఉదయం పోలీస్ ఎలక్షన్ అబ్జర్వర్ ప్రితేందర్ సింగ్ ఐపిఎస్ తనిఖీ చేశారు. నందిగామ పోలీస్ స్టేషన్‌కు అకస్మాత్తుగా వచ్చి సిఐ హనీష్, నందిగామ పోలీసు స్టేషను పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్స్, స్టేషన్‌ల వివరాలు అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ స్టేషన్లన తనిఖీ చేశారు.

నేడు ఓటుపై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ గాంధీ సెంటర్‌లో ప్రజలకు మంగళవారం ఓటుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నందిగామ ఎన్నికల అధికారి ఎ. రవీంద్రరావు సోమవారం తెలిపారు. సదస్సు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించిన జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి ఐఎఎస్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

గద్దె అనురాధ ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి విజయం తథ్యం అని, తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వటం ఖాయం అని జిల్లాపరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. సోమవారం సాయంత్రం 2వ డివిజన్ కుమ్మరి బజారు, పాండురంగ స్వామి గుడి ఏరియాలలో తెదేపా, జనసేన, బి.జె.పి బలపరిచిన కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరుతూ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలుకరిస్తూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అందించే పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మనం అందరం చంద్రబాబుకు అండగా ఉంటే రాష్ట్రం అభివద్ధి పథంలో దూసుకువెళుతుందన్నారు. వైకాపా వారు ఓటమి ఖాయమని భావించి రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని, వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టి కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

ఇంటికే పెన్షన్లు : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పెదపారుపూడి : మండలం భారత ఎన్నికల సంఘం ఆదేశాలను పాటిస్తూ కృష్ణా జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలను సూచనలను అనుసరించి పెన్షన్లు అందజేస్తామని ఎంపిడిఒ తెలిపారు. వికలాంగులకు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి, మంచానికే పరిమితమైన వారికి, నడవలేని స్థితిలో ఉన్నవారికి, యుద్ధ వీరుల వృద్ధ వితంతువులకు, ఇంటి వద్ద నగదు రూపంలో, మిగిలిన వారికి బ్యాంకు ఖాతాలో పెన్షన్ మొత్తం జమ చేయనున్నట్లు ఎంపిడిఒ టి.సీతామహాలక్ష్మి తెలిపారు. పెన్షన్ కోసం ఎవరూ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు.

విశ్రాంత ఉద్యోగి రామబ్రహ్మం మృతి

ప్రజాశక్తి - చల్లపల్లి : మండల పరిధిలోని పోగోలుకు చెందిన విశ్రాంత బిల్ కలెక్టర్, పాగోలు గ్రామ ప్రముఖులు కంఠంనేని రామబ్రహ్మం (75) సోమవారం ఉదయం స్వగృహంలో మృతిచెందారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. బిల్ కలెక్టర్‌గా సుదీర్ఘ కాలం పనిచేసి, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై, స్వచ్ఛ చల్లపల్లికి, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించారు. ప్రభుత్వం నుంచీ వచ్చే ఫించన్‌ను ప్రజాపయోగ కార్యక్రమాలకు ఖర్చుచేస్తూ తనదైన గుర్తింపు పొందారు. రామబ్రహ్మం మతిపట్ల పలువురు ప్రముకులు, గ్రామ ప్రజానీకం, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సంతాపం తెలియచేసి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన కుమార్తె, కుమారుడు నేత్రదానం పట్ల అవగాహన కలిగి ఉండి ఉండటంతో చల్లపల్లికి చెందిన ప్రముఖ వైద్యులు స్వచ్ఛ సుందర చల్లపల్లి రూపకర్త డి.ఆర్.కె ప్రసాద్ చొరవతో నేత్రదానం చేసేందుకు సమ్మతించారు. విజయవాడ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి టెక్నీషియన్ సాయి ద్వారా సాయంత్రం రెండు కార్నియాలను చల్లపల్లి వాసవి క్లబ్ సేకరించారు.



కళ్లు దానం చేస్తున్న కుటుంబీకులు

అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో ఎన్నికల బరిలో ఉన్న తొమ్మిది అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు నందిగామ ఎన్నికల అధికారి రవీంద్రరావు తెలిపారు. నందిగామ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మ్నొండితోక జగన్ మోహన్ రావుకు ఫ్యాన్ గుర్తు, టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్యకు సైకిల్ గుర్తు, కాంగ్రెస్ అభ్యర్థి మందా వజ్రయ్యకు హస్తం, బిఎస్‌పి అభ్యర్థి బర్రె ఉదయ్ కిరణ్‌కు ఏనుగు, సమాజ్ వాది పార్టీ అభ్యర్థి కటారపు శాంతారావుకు సైకిల్ పంపు, జై మహాభారతీ పార్టీ అభ్యర్థి పణతీలాల్‌కు వేణువు, జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థి బెజవాడ గోపికి కోటు, ఇండిపెండెంట్ అభ్యర్థి నిప్పులపల్లి కోటేశ్వరరావుకు గన్నకిసాన్, మరో ఇండిపెండెంట్ అభ్యర్థి సుందర్ కొత్తపల్లికి యాపిల్ గుర్తులు కేటాయించినట్లు ఎన్నికల అధికారి రవీంద్రరావు సోమవారం పేర్కొన్నారు.



సూపర్ సిక్స్ పథకాల పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



ముఖ్యఅతిథిగా మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

ఆరు పథకాలతో ప్రజలకు మేలు

ప్రజాశక్తి - గంపలగూడెం : టిడిపి ప్రవేశపెట్టిన ఆరు పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని గంపలగూడెం టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు కాజా రవికుమార్ తెలిపారు. అభ్యర్థుల గెలుపును కోరుతూ ఎన్డీఏ కూటమి సభ్యులతో కలసి ఎన్టీఆర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఎస్‌వివికె కళ్యాణమండపంలో సోమవారం జగ్గయ్యపేట బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా కార్యవర్గం ఎన్నికయింది. బ్రాంచ్ ప్రెసిడెంట్‌గా ఎం.కొండయ్య, సెక్రటరీగా ఏ సైదులు, ట్రెజరర్‌గా బి.ప్రసాదు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు ఏజెంట్లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు పాల్గొన్నారు.

జె టాక్స్ పేరుతో మోసం

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలను జె టాక్స్ పేరుతో వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు తెలిపారు. మండలంలోని సోమవారం సాయంత్రం ఊటుకూరులో (టిడిపి) ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజేశ్వరరావు మాట్లాడుతూ, రేపటి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు సమిష్టిగా పాల్గొన్నారు.

సారా విక్రేతకు జరిమానా

ప్రజాశక్తి - తిరువూరు : చట్టవ్యతిరేకంగా సారా అమ్ముతున్న ఒక వ్యక్తికి ఎ.కొండూరు తహశీల్దారు రియాజ్ హుస్సేన్ సోమవారం రూ.30 వేలు జరిమానా విధించారు. స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో తిరువూరు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఎ.కొండూరుకు చెందిన భరోతు హరిబాబు సారా విక్రయిస్తుండగా అరెస్టు చేసి తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా, రూ.30 వేల జరిమానా విధించారు. గంపలగూడెం మండలం ఊటుకూరులో తెలంగాణ మాద్యాన్ని తరలిస్తూ పట్టుబడిన భూతపాటి సపోలు నుంచి 50 మద్యం సీసాలు స్వాధీ నం పరుచుకున్నామని, షేక్ మస్తాన్ అనే మరో వ్యక్తి కూడా తెలంగాణ మద్యం విక్రయిస్తూ పట్టుపడగా గంపలగూడెం తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని తెలిపారు.



ఆర్థిక సాయం చేస్తున్న రామకృష్ణ, తదితరులు

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేట టిడిపి టౌన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో లలితా రామకృష్ణ సౌజన్యంతో విస్సన్నపేట ఎస్‌టి కాలనీకి చెందిన దుమ్మానబోయన.స్వామి అనారోగ్యంతో బాధపడుతుండటంతో రూ.5 వేలు ఆర్థిక సహాయం టిడిపి మండల కార్యాలయంలో లలిత రామకృష్ణ అందజేశారు.

మేథో సంపత్తి హక్కులపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్: మేథో సంపత్తి హక్కులపై అవగాహన పెంచుకోవటం ద్వారా మరింత ఆదాయాన్ని పొందవచ్చుని కేంద్ర పెటెంట్లు అండ్ డిజైన్స్ జాయింట్ కంట్రోలర్ (చెన్నై) ఎం అజీత్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'మేథో సంపత్తి హక్కులు' అంశంపై వర్క్‌షాప్‌ను సోమవారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యవక్తగా హజరైన ఎం అజీత్ మాట్లాడుతూ మేథో సంపత్తి హక్కులపై భారతదేశంలో చాలా వెనుకబాటు ఉందన్నారు. దేశానికి చెందిన అనేక ఉత్పత్తులపై ఇతర దేశాలు పెటెంట్లు పొందటం ద్వారా హక్కులను సాధించి ఆదాయాన్ని పొందుతున్నాయన్నారు. వివిధ సంస్థలు, వ్యక్తులు వారు రూపొందించిన ఆవిష్కరణలు, ఉత్పత్తులపై వారికి హక్కులు ఉంటాయన్నారు. వీటిని అధికారికంగా నమోదు చేయించుకోవటం ద్వారా ప్రపంచ వ్యాపితంగా మేథో సంపత్తి హక్కులను పొందవచ్చన్నారు.



మాట్లాడుతున్న ఎం. అజీత్

ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం

ప్రజాశక్తి కంచికచర్ల : అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులు ఉత్సాహంగా పాటలకు డాన్సులు చేశారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం గురించి తెలుగు మాస్టర్ ఇస్మాయిల్ వివరించారు. ప్రపంచ ప్రజలందరూ ఒకటే అని తెలియచేయటమే అంతర్జాతీయ నృత్య దినోత్సవ ప్రాధాన్యత అని వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు, డ్రాయింగ్ మాస్టర్ సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

42 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిధిలోని మూడు సచివాలయాలకు చెందిన 42 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో ఎం.మరియా దేవి తెలిపారు. సోమవారం అశ్వరావు పాలెం గ్రామానికి చెందిన పదిమంది అవనిగడ్డ మూడవ సచివాలయానికి చెందిన 21 మంది దక్షిణ చిరువోలు లంక సచివాలయానికి చెందిన 11 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు కార్యదర్శులకు వారి రాజీనామాలను అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు. గతంలో విధి నిర్వహణలో పొరపాట్లు చేసినందుకు ముగ్గురిని విధుల నుండి తొలగించడంతో మండలంలో 225 మంది వాలంటీర్లకు గానూ 42 మంది వాలంటీర్లు విధుల నుండి బయటకు వచ్చారని ఎంపీడీవో చెప్పారు.

పెన్షన్లు ఇంటింటికీ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - బంటుమిల్లి : సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సామాజిక పెన్షన్లు ఇంటింటికి ఇవ్వాలని కోరుతూ బంటుమిల్లి ఎంపిడిఒ కార్యా లయంలో జూనియర్ అసిస్టెంట్ నజీర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ నెల పెన్షన్లు తీసుకోవడంలో పెన్షన్‌దారులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని పెన్షన్‌ను ఇంటికి తెచ్చి అందజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నట్లు వినతిపత్రంలో తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు, పొదిలి వెంకన్న, నాగిశెట్టి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి సత్కారం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 590 మార్కులు సాధించిన కావ్యశ్రీని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. వత్సవాయిలోని మహామేరు శ్రీ చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవి సహిత నవ ఉప ఆలయ క్షేత్ర ప్రాంగణంలో ఈ సన్మానం ఏర్పాటు చేసి అమ్మవారి చిత్రపటాన్ని వేద పండితులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలాపూర్ణ చందర్రావు, సంఘ పెద్దలు గుర్రం కోటేశ్వరరావు, జిల్లా ప్రాంతీయ సహాయ కార్యదర్శి చిరునోముల రమేష్, మండల ఉపాధ్యక్షులు గుర్రం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, షేక్ రసూల్ పాల్గొన్నారు.

'పెన్షన్ల పంపిణీలో శవరాజకీయాలు'

ప్రజాశక్తి - అవనిగడ్డ : రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు పంపిణీ విషయంలో ముఖ్యమంత్రి శవ రాజకీయాలకు పాల్పడుతున్నారని టిడిపి నాయకులు విమర్శించారు. సోమవారం అవనిగడ్డలో పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మే నెలలో ఇవ్వాల్సిన పెన్షన్ల విషయంలో వారిని ఎండల్లో తిప్పి అందులో వారికి ఏదైనా హాని జరిగితే దానిని ప్రతిపక్షాలపై నెట్టి రాజకీయాల ద్వారా లబ్ధి పొందాలని జగన్మోహన్ రెడ్డి దుష్ట పన్నాగమని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా మే ఒకటో తేదీని ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

టయోటా బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : టయోటా రూమియన్ సరికొత్త గ్రేడ్ జీ ఏటీ కార్ల బుకింగ్స్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్ తెలిపారు. నగరంలోని టయోటా డీలర్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివరాలను తెలిపారు. కొత్తగా విడుదల చేసిన జీ - ఏటీ వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ రూపొందించారని తెలిపారు. అత్యంత ఆకర్షణీయంగా రూపొందించిన కారు ఎక్స్ షోరూమ్ ధర రూ.13 లక్షలుగా నిర్ణయించగా, మే 5వ తేదీ నుండి డెలివరీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు రూ.11 వేలు బుకింగ్స్ రుసుముతో ఏదైనా అధీకృత టయోటా డీలర్‌షిప్‌లో లేదా ఆన్‌లైన్‌లో కూడా వాహనాన్ని బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

సంతానోత్పత్తిపై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో నగరంలో ఫెర్టిలిటీపై సదస్సు నిర్వహించినట్లు ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రతినిధి కె.రాజేష్ తెలిపారు. నగరంలోని ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విజయవాడ ప్రసూతి, గైనకాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. సంతానోత్పత్తి పరిశ్రమకు ఒక ఆకృతిని అందించే కీలక అంశాలను నిపుణులు ఈ సదస్సులో చర్చించారని తెలిపారు. సంరక్షణతో పాటు వంధత్వంలో జీవక్రియ ఆరోగ్యం యొక్క పాత్ర, సంతానోత్పత్తిలో కీ హోల్ సర్జరీ,. ఏఆర్టీ చట్టంపై గైనకాలజిస్ట్ దృక్పథం, ఇటీవల జరిగిన పలు అంశాలను గురించి ఇందులో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఫెర్టిలిటీకి సంబంధించి సంతానోత్పత్తి మెరుగైన ఫలితాల కోసం ఖచ్చితత్వం, వంధత్వంలో అల్ట్రా సోనోగ్రఫీ యొక్క వినియోగంపై సదస్సులో చర్చించినట్లు తెలిపారు.

ఆకులలకు సత్కారం



ప్రజాశక్తి - భవానీపురం : వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియ మితులైన ఆకుల శ్రీనివాస కుమార్‌ను రాష్ట్ర కాపు నాడు నాయకులు, వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి వడ్లాని మాధవరావు ఘనంగా సత్కరించారు. సోమవారం మాధవరావు కార్యాలయంలో ఆకులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కాపు ప్రముఖులు పాల్గొని ఆకుల శ్రీనివాస్‌కు అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగనన్న అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. మళ్లీ జగన్‌ను సీఎంగా చేసుకోవాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరావు మాట్లాడుతూ పదవికి వన్నెతెచ్చే నాయకుడైన ఆకుల శ్రీనివాస్ వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులవడం అభినందనీయమని అన్నారు.

జలీల్‌ఖాన్‌పై బాషి ఘాటు విమర్శలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసినటువంటి జలీల్ ఖాన్ మతతత్వ పార్టీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరిని పక్కన పెట్టుకొని ఓటర్లతో ప్రమాణం చేయించడం ఎంతవరకు సబబు అని ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి షేక్ హసన్ బాషి విమర్శించారు. సోమవారం పంజాసెంటర్ తన కార్యాలయంలో బాషి మాట్లాడుతూ బిజెపి మతతత్వ పార్టీ అని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు పెద్దపీట వేస్తూ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను ముస్లింలకు కేటాయించారని, అందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా మైనార్టీ అయిన షేక్ ఆసిఫ్‌ని ప్రకటిస్తే ఈ రోజున మతతత్వపార్టీ బిజెపి అభ్యర్థికి మీరు మద్దతు పలకడం సరైనది కాదని జలీల్ ఖాన్ వైఖరిని విమర్శించారు.

విజేతలుగా అనంతపురం, కృష్ణా జట్లు

ముగిసిన రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్, పోరంకి ఎస్.ఆర్.కె.టెన్నిస్ అకాడమీలో ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ రెండు రోజుల పాటు జరిగింది. ఈ ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దారం దిలీప్ కుమార్ తెలిపారు. 10 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొనగా పురుషుల టీమ్ విభాగంలో అనంతపురం జిల్లా జట్టు ప్రథమ స్థానం, ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ స్థానం, గుంటూరు జిల్లా తతీయ స్థానం సాధించాయి. మహిళల టీమ్ విభాగంలో కష్ణాజిల్లా ప్రథమ స్థానం, ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ స్థానం, గుంటూరు జిల్లా తతీయ స్థానం కైవసం చేసుకున్నాయి. వ్యక్తిగత సింగిల్స్ పురుషుల విభాగంలో ఎస్.విహిత్ (కృష్ణా) ప్రథమ స్థానం, సుధనవ్ రవి నందన్ (నెల్లూరు) ద్వితీయ స్థానం, ఎస్.ఆరోన్ రోనాల్డిన్ హెూ (అనంత పురం) తృతీయ స్థానం సాధించగా మహిళల సింగిల్స్ విభాగంలో పి.లావణ్య (కృష్ణా) ప్రథమ స్థానం, ఎమ్.భావన (కృష్ణా) ద్వితీయ, ఎన్.అనూష (కృష్ణా) తతీయ స్థానం సాధించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు, వివిధ జిల్లాల అసోసియేషన్ ప్రతినిధుల చేతుల మీదగా ట్రోఫీలను అందజేశారు. అనంతరం రాష్ట్ర జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు పంజాబ్ రాష్టంలోని మొహాలిలో మే 29 నుండి జూన్ 2వతేదీ వరకు జరిగే 21వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటాయని అధ్యక్షులు వి.శ్రీనుబాబు పేర్కొన్నారు.



ఆంధ్రప్రదేశ్ జట్లు : పురుషుల విభాగంలో ఎస్.విహిత్ (కృష్ణా), ఎమ్.సుధనవ్ రవి నందన్ (నెల్లూరు), ఎస్.ఆరోన్ రోనాల్డిన్ హో (అనంతపురం), ఎమ్.రేవంత్, బి.ఎమ్.ఎన్.వి.కార్తిక్, పి.వేదన్షు చిన్మాస్ (ఎన్టీఆర్), వై.భాను ప్రకాష్ (అనంతపురం), కె.సాకేత్ సాయి(నెల్లూరు), మహిళల విభాగంలో పి.లావణ్య, ఎమ్.భావన, ఎస్.అనూష, సిహెచ్.గీత ప్రీతి, ఎస్.యశస్వి (కష్ణా), ఏ.ఎస్.వైశాలి, ఏ.కీర్తన (ఎన్టీఆర్), ఎస్.కిరణ్మయి (అనంతపురం)లు ఎంపికయ్యారు.

ఆసిఫ్‌కు ముస్లిం ఐక్యవేదిక మద్దతు

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం పశ్చిమ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అసిఫ్‌ని రాష్ట్ర ముస్లింఐక్యవేదిక రాష్ట్ర సంయమనకర్త అహ్మద్ భాయ్ (చందన్) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి, నగర అధ్యక్షులు రహీం ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువాలతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం ఆసిఫ్ కి పూర్తి మద్దతుగా గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి సలావుద్దీన్, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ నూర్. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు. అబ్దుల్ రెహమాన్. ఉపాధ్యక్షుడు. అబ్దుల్లా. సహాయ కార్యదర్శి. అహ్మద్. మహిళా అధ్యక్షురాలు. షేక్ నసీమా. కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి సద్దాం ఖాన్, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షులు నాగూర్ వలి తదితరులు మైనారిటీలు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యేనా?



ఆస్పత్రిలోని వైద్య పరికరాలు

నందిగామలో పేరుకే వందపడకల ఆస్పత్రి, వైద్యం ప్రాథమిక స్థాయిలో అందుతుంది. ఆస్పత్రి స్థాయి కాగితాలకే పరిమితమైంది. భవనాలు నిర్మాణాలకు నిధులు మంజూరు కాలేదు. ఎన్నికల సమయంలో ఓటర్ల ను ఆకట్టుకునేలా శంకుస్థాపన పేరుతో హడావుడి చేశారని ఆరోపణలు వస్తున్నాయి.



ప్రజాశక్తి- నందిగామ

నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి స్థాయి పెంచుతూ ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ 6న జి వో 46 జారి అయింది. రూ.38.48 కోట్లు మంజూరు చేసింది. ఆ మొత్తంలో క్యాపిటల్ కాస్ట్‌గా రూ. 28.50 కోట్లు, రికరింగ్ కాస్ట్‌గా 3.38 కోట్లు, ల్యాండ్ ఎక్విజేషన్ రూ. 2.50 కోట్లు కేటాయిస్తున్నట్లు జిఓలో పేర్కొంది. అన్ని వసతులతో వందపడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దాలంటే ప్రస్తుత భవనాలు సరిపోవడం లేదు. భూ సేకరణకు రూ.2.50 కోట్లు మంజూరు చేసిన నిధులు మాత్రం విడుదల చేయలేదు. ఆస్పత్రి నిర్మాణంకు భూములు ఇచ్చిన రైతులకు డబ్బులు చెల్లించ లేదు. రిజిస్ట్రేషన్ చేయలేదు.

నిరుపయోగంగా స్కానర్

రోజుకు 250 ఓపి వస్తుంది. రోగులకు సాధారణ వైద్యం మాత్రమే అందిస్తున్నారు. స్కానింగ్, ఎక్సరే యంత్రాలు వున్నా రోగులను బయటకు పంపుతున్నారు. రేడియాలజిస్ట్, సోనాలజిస్ట్‌లు లేరు. గర్భిణులకు స్కానింగ్ చేయాలంటే ప్రైవేటు ల్యాబ్ లలో వెయ్యి వరకు తీసుకుంటున్నారు. ఎక్సరే యంత్రం 100 కెవి వుంది. కనీసం 300కెవి యంత్రం ఉంటేనే పూర్తి స్థాయిలో ఎక్సరే లు తీయడానికి వీలవుతుంది. కొన్ని పరీక్షలకు ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్ళవలసి వస్తోంది. గతంలో గుడిమెట్ల గ్రామానికి చెందిన గర్భిణి వైద్యశాలకు రాగా ఉమ్మనీరు తక్కువగా వుందని అంబులెన్స్‌లో విజయవాడ తరలించాల్సిన పరిస్థితి.

అవసరమైతే శస్త్ర చికిత్సలు

నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ప్రసవ సమయంలో అవసరమైతే గర్భిణులకు శస్త్ర చికిత్స చేస్తున్నారు. అత్యవసరమైతే విజయవాడ పంపుతున్నారు. వైద్యులు వున్న వసతులు లేక చిన్నపాటి శస్త్ర చికిత్సలకు పరిమితవున్నారు. ఆర్థోపెడిక్ వైద్యులు వున్నప్పటికీ శస్త్ర చికిత్స చేసేందుకు సౌకర్యాలు కలిగిన థియేటర్ లేదు. చిన్న ఎముక విరిగినా విజయవాడ వెళ్లాల్సిందే. జాతీయ రహ దారి ఉన్నందున రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి ఇక్కడికి తీసుకు వస్తే సాధారణ చికిత్స చేసి విజయ వాడ పంపిస్తున్నారు. సకాలంలో 108 అంబులెన్స్‌లు రాక, ప్రైవేటు అంబులెన్స్‌లకు డబ్బులు చెల్లించ లేక ఇబ్బం దులు పడుతు న్నారు. కొందరు స్థానిక ప్రైవేటు వైద్య శాలలకు వెళ్తున్నారు. ఖర్చులు చేసిన సకాలంలో వైద్యం అందక క్షతగాత్రులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కోకొల్లలు.

పేరుకే 100 పడకల ఆస్పత్రి

నందిగామలో తొలుత 50 పడకలుగా వున్న వైద్య శాలను వందపడకలు చేసిన ప్రభుత్వం ఆ మేరకు వైద్యులు, టెక్నీషియన్‌లు, నర్సింగ్ సిబ్బందిని పెంచాల్సి ఉంది. వైద్య పరికరాలు, శస్త్ర చికిత్స గదులు, ఇతర వసతులు లేవు. అత్యవసర వైద్యానికి విజయవాడ వెళ్ళవలసిందే. దూరం వెళ్లి పేద, మధ్య తరగతి ప్రజలు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. స్థాయి మారినా మెరుగైన వైద్యం అందడం లేదని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి వంద పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసి రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.


జనరల్ వార్డు